ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.23.01.25 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం సుమారు 1.32 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను పొందడంతో చారిత్రక మైలురాయిని సాధించింది.
2. రాష్ట్రం - అమెజాన్, ఇన్ఫోసిస్ కంపెనీలతో – ఈ రోజు మరో రెండు ప్రధాన పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకుంది.
3. కుటుంబ బంధాలను, నైతిక విలువలను పెంపొందించే సాహిత్యాన్ని సృష్టించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ రచయితలకు పిలుపునిచ్చారు.
4. నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు కృషి చేయాలని  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.

------------------------

**TG-WEF**

దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం 1.32 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను పొందడం ద్వారా మైలురాయిని

సాధించింది. ఇది రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నడూ లేని విధంగా అత్యధిక పెట్టుబడులుగా గుర్తించబడింది, గత ఏడాది రికార్డు 40 వేల 232 కోట్ల రూపాయల కంటే ఇది మూడు రెట్లు అధికం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని బృందం, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పారిశ్రామిక ప్రముఖులతో - విజయవంతమైన సమావేశాలను నిర్వహించింది, ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లోని పది ప్రధాన కంపెనీలతో ఒప్పందాలు కూడా కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల వల్ల రాష్ట్రంలో దాదాపు 46 వేల ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ కోసం రాష్ట్ర విజన్, తెలంగాణ రైజింగ్ 2050 వ్యూహంతో ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షించింది. ప్రపంచ పారిశ్రామికవేత్తలు హైదరాబాద్‌ను వివిధ రంగాల్లో అభివృద్ధికి అనుకూల వాతావరణం ఉన్న నగరంగా గుర్తించారు. రాష్ట్ర సాధన పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గర్వపడుతున్నారని, రికార్డు స్థాయి పెట్టుబడులు ప్రపంచ వేదికపై తెలంగాణకు పెరుగుతున్న ఆధరణను ప్రస్ఫుటిస్తున్నాయని ఒక అధికారిక ప్రకటన పేర్కొంది.

**PN**

------------------------

**INVESTMENTS**

తెలంగాణ రాష్ట్రం దావోస్ లో - అమెజాన్, ఇన్ఫోసిస్ కంపెనీలతో మరో రెండు ప్రధాన పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకుంది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ (AWS) తెలంగాణలో డేటా సెంటర్లలో 60 వేల కోట్ల రూపాయల పెట్టుబడిని ప్రకటించగా,

ఇన్ఫోసిస్ లిమిటెడ్ - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, పోచారంలో ఇన్ఫోసిస్ ఐటి క్యాంపస్‌ను విస్తరించి 17 వేల ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించింది. అమెజాన్ గ్లోబల్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ - మైఖేల్ పంకే, ఇన్ఫోసిస్ సిఎఫ్ఓ జయేష్ సంఘ్రాజ్కా - దావోస్‌లోని తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధులను కలిశారని అధికారిక ప్రకటన తెలిపింది. రాష్ట్రం ఇప్పుడు దేశంలో వివాదారహిత కేంద్రంగా, డేటా సెంటర్ల హబ్‌గా మారిందని ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు అన్నారు.

**MSL**

-----------------------------------

**INVESTMENTS 2**

ప్రపంచ పెట్టుబడిదారి సంస్థ బ్లాక్‌స్టోన్ కూడా హైదరాబాద్‌లో 150 మెగావాట్ల అత్యాధునిక డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు 4 వేల 500 కోట్ల రూపాయల పెట్టుబడులను ప్రకటించింది. బ్లాక్‌స్టోన్ లుమినా, కంపెనీ డేటా సెంటర్ విభాగం, జెసికె ఇన్‌ఫ్రా భాగస్వామ్యంతో తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. హైదరాబాద్‌లో 15 వేల కోట్ల రూపాయలతో 300 మెగావాట్ల అత్యాధునిక డేటా సెంటర్ సదుపాయాన్ని నెలకొల్పేందుకు అమెరికాకు చెందిన ప్రముఖ కంపెనీ టిల్‌మన్ గ్లోబల్ హోల్డింగ్స్ తో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించనున్నట్లు విప్రో ప్రకటించింది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 5

వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక ఫోరం సందర్భంగా ఈ ప్రకటన చేశారు.

**PN**

---------------------------

**మెదక్ జిల్లా**

మెదక్ జిల్లా పోలీస్ ఆఫీస్ లో కవాతు ప్రాంగణం, సెల్యూట్ బేస్ ప్రాంగణానికి డిజిపి డాక్టర్ జితేందర్  శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ జితేందర్ మెదక్ జిల్లాకు పరేడ్ గ్రౌండ్ రావడం శుభ సూచికం అన్నారు. పోలీస్ సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా సిబ్బంది కృషి చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులకు క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వం అవసరమని చెప్పారు. సరెండర్ లీవుల బిల్లుల కోసం 200 కోట్ల రూపాయలు, ఆరోగ్య భద్రతకోసం 75 కోట్ల రూపాయయలు ప్రభుత్వం విడుదల చేసినట్లు  చెప్పారు.

**మెదక్ పీటీసీ**

---------------------------

**JUDGES**

తెలంగాణ హైకోర్టులో నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు ఈ నెల 25న ఉదయం 10 గంటల 45 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేస్తారని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ తెలియజేశారు.  హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా

జ్యుడీషియల్ అధికారులు రేణుకా యార, నర్సింగ్ రావు నందికొండ, తిరుమల దేవి, మధుసూధనరావు బొబ్బిలిరామయ్య నిన్న నియమితులయ్యారు.

**MSL**

----------------------------

**సంగారెడ్డి**

వచ్చేనెల మొదటి వారంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం నేరేడుగుంట గ్రామసభలో మంత్రి పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అందించి, అండగా నిలుస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. మహిళల కోసం, రాష్ట్రంలోనే మొట్టమొదటిగా జిల్లా కేంద్రంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రభుత్వం సాయం అందించిందని అన్నారు.

**SANGAREDDY. PTC**

---------------------------

**BANDI**

కరీంనగర్‌లోని ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలలో ఈరోజు జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ మూడు పుస్తకాలను ఆవిష్కరించారు. వీటిలో డాక్టర్ గండ్ర లక్ష్మణరావు రచించిన "రామాయణ

కల్పవృక్షం - లోకానుశీలం", డాక్టర్ మండలోజు నరసింహ స్వామి రచించిన "డాక్టర్ వెలిచాల కొండల్ రావు జీవితం వాంగ్మయ సేవ", ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణ రచించిన Fragrance of life పుస్తకాలు ఉన్నాయి. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కుటుంబ బంధాలను, నైతిక విలువలను పెంపొందించే సాహిత్యాన్ని సృష్టించాలని రచయితలకు పిలుపునిచ్చారు. అర్థవంతమైన, ఆలోచింపజేసే పనుల ద్వారా భారతీయ వారసత్వ సంపదతో తిరిగి అనుసంధానం అవ్వాలని యువతను ప్రోత్సహించారు. సాహిత్యం, సంస్కృతి, సమాజానికి రచయితలు ఎనలేని సేవలందిస్తున్నారని ప్రశంసించారు.

**PTC/KMN**

-------------------------

**TRILLION TREE**

గ్లోబల్ ట్రిలియన్ ట్రీ ప్రచారానికి తెలంగాణ నిబద్ధత కలిగి ఉందని ఒక ట్రిలియన్ చెట్లను నాటి పచ్చదనాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞ పర్యావరణ పరిరక్షణకు, రాబోయే తరాలకు సుస్థిర భవిష్యత్తును అందిస్తుంది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమ్మిట్‌లో భాగంగా వన్ ట్రిలియన్ ట్రీ ఆర్గనైజేషన్ ప్రతినిధులు తెలంగాణ పెవిలియన్‌ను సందర్శించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమై పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రిలియన్ ట్రీ ఆర్గనైజేషన్ నిర్వాహకుడు - ఫ్లోరియన్ పెర్నాజ్‌తో పాటు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**PN**

---------------------

**PM NETAJI**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఈ రోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా మాట్లాడుతూ.. మోదీ.. అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యాన్ని సాధించేందుకు దేశ ప్రజలు తప్పనిసరిగా కృషి చేయాలని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ.. ప్రజలు దేశ స్వాతంత్ర్యం కోసం సమర్థవంతంగా సవాళ్లను ఎదుర్కొన్న నేతాజీ వంటి నాయకుల మేదస్సును అలవర్చుకోవాలని మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేయాలనుకునే వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రధానమంత్రి హెచ్చరించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఆయనకు నివాళులర్పించారు.

**NSD**

-----------------------------

**యాదాద్రి భువనగిరి**

భువనగిరి మార్కెట్ చైర్మెన్ కునకుంట్ల రేఖ బాబురావుతో పాటు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.

**పీటీసీ యాదాద్రి భువనగిరి**

-------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 23RD JAN, 2025**
**SDP:HR (Released at 16:37) PAGE NO: 01**

**BANDI:** Union Minister of State for Home Affairs, Bandi Sanjay Kumar, unveiled three books at a function held at SRR College in Karimnagar today. The books included "Ramayana Kalpavriksham – Lokanushilanam" by Dr Gandra Lakshmana Rao, "Dr Velichala Kondal Rao Jeevitham – Vangmaya Seva" by Dr Mandaloju Narasimha Swamy, and "Fragrance of Life" (an English translation) by Professor Kaluvakunta Ramakrishna. In his address, Union Minister urged writers to create literature that fosters family bonds, promotes moral values, and instils a sense of national pride. He encouraged the youth to reconnect with the richness of Indian heritage through meaningful and thought-provoking works. He expressed admiration for the authors, acknowledging their invaluable contributions to literature, culture, and society. The Minister commended Dr Lakshmana Rao for his profound analysis in "Ramayana Kalpavriksham – Lokanushilanam" and also praised Dr Kondal Rao’s unwavering dedication to literature and journalism. Bandi Sanjay Kumar The event was a tribute to the transformative power of literature, celebrating its role in inspiring and uniting society. PTC/KMN 15

**TG-WEF:** Telangana Government has achieved a historic milestone by securing investments worth 1.32 lakh crore rupees during the World Economic Forum (WEF)conference in Davos. This marks the highest-ever investment inflow since

the formation of the State, more than tripling last year's record of 40,232 crore rupees. The team led by Chief Minister Revanth Reddy and IT & Industries Minister Sridhar Babu and the Telangana Rising delegation held successful meetings with industrial leaders, signing agreements with ten major companies across IT, AI, and energy sectors. These agreements are expected to create approximately 46,000 jobs in the State. The State's vision for Future City in Hyderabad, coupled with its Telangana Rising 2050 strategy, has captivated global investors. Global industrialists have recognized Hyderabad as a city with a favourable environment for growth across multiple sectors. Chief Minister A Revanth Reddy expressed pride in the state's achievement, emphasizing that the record-breaking investments highlight Telangana's growing influence on the global stage, according to an official statement today. PN 15



**INVESTMENTS:** Telangana State has bagged two more major investment deals from Amazon and Infosys. These deals have been announced in Davos. Amazon Web Services (AWS) announced 60 thousand crore rupees investment in Telangana in Data centres while Infosys Limited has agreed to expansion of Infosys' IT campus at Pocharam in Medchal Malkajgiri district and provide 17 thousand jobs. Before the announcement, the Amazon represented by its vice president Global policy Michael Punke and Infosys CFO Mr Jayesh Sanghrajka met the Telangana delegation led by Chief Minister Revanth Reddy at the Telangana pavilion in Davos, an official release said. IT Minister D Sridhar Babu said the State is now undisputed capital and hub of Data Centres in India. MSL10

**INVESTMENTS 2:** Global investment leader Blackstone also announced a 4,500 crore rupees investment to establish a 150 MW State-of-the-Art data centre facility

in Hyderabad. Blackstone Lumina, company's Data Centre division, signed a MoU with the Telangana government in partnership with JCK Infra. The Government of Telangana also signed a MoU with Tillman Global Holdings, a leading US-based company, to establish a 15,000 crore rupees, 300 MW State-of-the-Art data centre facility in Hyderabad. Wipro also announced expansion of its operations in Hyderabad with establishment of a new IT centre at its Gopanapalli campus in Financial district. The project will generate 5,000 direct and indirect jobs. The announcements were, made during World Economic Forum in Davos. PN 10

**TRILLION TREE:** Telangana Chief Minister Revanth Reddy has pledged Telangana's commitment to global 'Trillion Tree Campaign', an ambitious initiative to plant one trillion trees and foster a greener planet. This pledge underscores State's dedication to environmental protection and ensuring a sustainable future for generations to come. As part of the ongoing World Economic Forum Summit in Davos, representatives of the One Trillion Tree Organisation (1t.org) visited Telangana Pavilion and met with Chief Minister Revanth Reddy and Industries Minister Sridhar Babu to take environmental pledge. Nicole Schwab, a member of the Executive Committee of the World Economic Forum and cofounder of the Nature Positive Pillar, along with Florian Vernaz, an organiser of 1t.org, participated in the program. PN 11



**PM-NETAJI:** Prime Minister Narendra Modi today reiterated country's commitment to become third largest economy in the world by taking inspiration from Netaji Subhas Chandra Bose. Speaking on the 128th birth anniversary of Netaji Subhas Chandra Bose today, the Prime Minister said, the countrymen must strive to work towards achieving the goal of developed India. Remembering the contributions of Netaji Subhas Chandra Bose, Modi said, people must come out

from their comfort zone and adopt excellence by focussing on efficiency like Netaji, who adopted challenges for the freedom of the country. The Prime Minister said people must be cautious of those who want to weaken the country. President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhari paid tributes to Netaji Subhas Chandra Bose on his birth anniversary. NSD 11

**CELEBRATIONS:** The centenary celebrations of the Hyderabad Deccan Brahma Samaj Mandir will be held on coming Saturday in Hyderabad. The Hyderabad Deccan Brahma Samaj Mandir was built by Raj Bhagyareddy Verma with an aim to uplift Dalits and build an equal society. A release stated that Brahma Samaj President Challa Keshav Chand will senior Brahma Samaj members and others will participate in the event. ----MSL 6

**JUDGES:** Four additional judges who have been appointed in Telangana high Court will be sworn-in at 10.45 AM on 25th of this month. The registrar general of the High Court has informed this in Hyderabad. Judicial Officers Renuka Yara, Narsing Rao Nandikonda, Tirumala Devi and Madhusudhan Rao Bobbili Ramaiah have been appointed as Additional Judges of the High Court a day before. MSL5

**MAOIST:** Police today confirmed that Chandrahas, a key Maoist leader from Telangana, was killed in an encounter at Chhattisgarh-Odisha border on Tuesday. The body of Chandrahas, a native of Yapral, Jawaharnagar in Hyderabad, was identified by the police. He served as the East Zonal Bureau Incharge under Odisha state committee and carried a bounty of Rs 20 lakh. He had been on the run since 1985. In the exchange of fire, over 20 Maoists were killed, with 17 bodies already shifted to Raipur for postmortem. A search operation is underway to locate the remaining bodies of the Maoists. DESK 8

-